# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్

# (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



## చాణక్య చిన్న, మధ్య తరహా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల పథకం

**Chanakya Scheme for Small and Medium Entrepreneurs (CS-SME)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించడానికై 2016-17 సంవత్సరానికి "చాణక్య చిన్న, మధ్య తరహా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల పథకం (CS-SME)" ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద నూతనంగా బిజినెస్ యూనిట్ ను నెలకొల్పడానికై ప్రాజెక్టు వ్యయం ప్రాతిపదికగా ప్రోత్సాహక రాయితీ (**Back-End Subsidy**) అందజేయ బడుతుంది.

**ఆశయం**

ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో చిన్న, మధ్య తరహా ఔత్సాహిక పరిశ్రమలను నెలకొల్పడానికై బ్రాహ్మణులను ప్రోత్సాహించటం.

**పరిధి**

దిగువ వివరించిన విధంగా, సరిక్రొత్త చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పే ఆంధ్రప్రదేశ్ కు చెందిన బ్రాహ్మణులకు ఈ  పథకం వర్తిస్తుంది:

| | చిన్న | మధ్య తరహా |
|---|---|---|
| ప్రాజెక్టు వ్యయం | రూ.11 లక్షల నుండి రూ.100 లక్షల వరకు | రూ. 101 లక్షల నుండి రూ. 500 లక్షల వరకు |
| ప్రోత్సాహక రాయితీ (ప్రాజెక్టు వ్యయంలో %) | 20% గరిష్ఠంగా రూ.10 లక్షలు | 10% గరిష్ఠంగా రూ.25 లక్షలు |
| దరఖాస్తుదారుని మార్జిన్ (ప్రాజెక్టు వ్యయంలో %) | 10% | 10% |
| బ్యాంకు ఋణం | మార్జిన్ పోను ప్రాజెక్టు వ్యయం | మార్జిన్ పోను ప్రాజెక్టు వ్యయం |

**అర్హతలు**

- దరఖాస్తుదారుడు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వాడై యుండాలి.
- దరఖాస్తుదారుడు ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలలో దేనిలోనైనా నివసిస్తూ వుండాలి.
- క్రిందివారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది:
    - మొదటిసారిగా ఆర్థిక మద్దతు పథకాలను వినియోగించుకుంటున్న దరఖాస్తుదారులు
    - మహిళా దరఖాస్తుదారులు
- ప్రతిపాదిత యూనిట్ ను ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే నెలకొల్పాలి.
- పెట్టుబడి వ్యయం (Capital Expenditure) అవసరమైన ప్రాజెక్టులు
- దరఖాస్తుదారుడు చేపట్టదలచిన కార్యపథకం సాంకేతికంగా అనువైనదీ, ఆర్థికంగా ఆచరణ సాధ్యమైనదీ అయి వుండాలి. దాని ఔచిత్యాన్ని బట్టి కార్పొరేషన్ పరిశీలిస్తుంది.
- 2015-16 సంవత్సరంలో ఎలాంటి బిజినెస్ కార్యపధకానికైనా చాణక్య పథకం క్రింద కార్పొరేషన్ నుంచి ఏదైనా ఆర్థిక సహాయాన్ని (రాయితీ) వినియోగించుకున్న లబ్దిదారులు ప్రస్తుత పథకంలో అర్హులు కారు.
- రేషన్ కార్డులో పేర్కొనబడిన మొత్తం కుటుంబానికి ఒక్కసారి మాత్రమే రాయితీ ( subsidy ) మంజూరు చేయబడుతుంది.
- ABC లిమిటెడ్ నుంచి రాయితీ (subsidy) వాడుకునే దరఖాస్తుదారుడు తదుపరి ఐదు సంవత్సరాల వరకు ఇటువంటి మరియే పథకాలకు అర్హుడు కాడు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తును ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి (www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- దరఖాస్తుదారులు ఈ క్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి.
    1. దరఖాస్తుదారుని ఆధార్ కార్డు
    2. అర్హత గల అధికారి జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం మరియు ఆదాయ ధృవీకరణ పత్రం లేదా దరఖాస్తుదారుని పేరుమీద మీ-సేవ జారీ చేసిన సమీకృత ధృవపత్రం (కులం / ఆదాయం / నివాసం / పుట్టిన తేదీ) ఒకే pdf ఫైలులో

3. దరఖాస్తుదారుని అత్యున్నత విద్యార్హత ధృవపత్రం
4. ప్రాజెక్టు వ్యయం (భూమి / భవనం / షెడ్డు, సాధన సామాగ్రి, ఫర్నిచర్, ప్రాథమిక మరియు ఆరంభ పూర్వ ఖర్చులు, పెట్టుబడిగా మార్చే వడ్డీ, సహాయ మూలధనపు మార్జిన్), నిధులు ఎలా సమకూరినవి, లాభనష్టాలు, బ్యాలన్స్ షీటు, క్యాష్ ఫ్లూ స్టేట్ మెంట్ వగైరా ఆర్థిక విషయాల స్టేట్ మెంట్లతో కూడిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (Details Project Report), దానితో పాటు సదరు ప్రాజెక్టుకు తల ఆశయాకాంక్షలు, నేపథ్యం, సమర్థతలు ఎలా సరి తూగుతాయో సవివరమైన నివేదిక.
5. అందుబాటులో వుంటే పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ఋణం మంజూరుకు బ్యాంకు వారు ఇచ్చిన సమ్మతి లేఖ
6. పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్ (jpeg ఫార్మాట్ లో)

**ఎంపిక విధానం (దరఖాస్తుదారుని వద్ద బ్యాంకు వారి సమ్మతి లేఖ వుంటే)**

- ABC లిమిటెడ్ (రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ) అర్హులైన అభ్యర్థులను పరిశీలించి ఇంటర్వ్యూ చేస్తుంది.
- ABC లిమిటెడ్ ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సంబంధిత బ్యాంకుకు పంపిస్తుంది.
- సంబంధిత బ్యాంకు అభ్యర్థులకు ఋణాన్ని (ఇందులోనే ప్రోత్సాహక రాయితీ కూడా కలిసి వుంటుంది) మంజూరు చేస్తుంది.
- బ్యాంకు వారు ఋణ ఖాతా నంబరు, నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతా నంబరు, బ్యాంకు IFSC వివరాలతో పాటు ఋణం మంజూరు వివరాలు, మొదటి వాయిదా విడుదల తేదీని కార్పొరేషన్ కు తెలియజేస్తారు.
- ABC లిమిటెడ్ కు చెందిన అధికారులు యూనిట్ ను తనిఖీ చేసి, ఋణ మంజూరు లేఖ, ప్రాసెస్ నోట్ ఇత్యాది అవసరమైన అన్ని డాక్యుమెంట్ల ప్రతులను బ్యాంకు నుంచి తీసుకొని రాయితీ విడుదల కోసం కార్పొరేషన్ కు తమ నివేదికను సమర్పిస్తారు.
- సంబంధిత బ్యాంకుకు, లబ్దిదారుడికి ABC లిమిటెడ్ పరిపాలనా పరమైన మంజూరును ఉత్తర్వులను జారి చేసి, ప్రోత్సాహక రాయితీని లబ్దిదారుడి నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాకు క్రెడిట్ చేస్తుంది.
- మొదట విడుదల చేసిన తేదీ లగాయతు 3 సంవత్సరాల పాటు ప్రోత్సాహక రాయితీకి స్తంభన కాల వ్యవధి (lock-in-period) వుంటుంది.
- లబ్దిదారుడు బ్యాంకుకు క్రమబద్ధంగా చెల్లింపులు చేస్తూ వుండి, బ్యాంకుకు ఎగవేతదారుడు కాకుండా వుంటేనే ప్రోత్సాహక రాయితీ సర్దుబాటుకు అర్హుడవుతాడు.

- ABC లిమిటెడ్ సమ్మతి లేనిదే ప్రోత్రాహక ప్రోత్సాహక రాయితీని బ్యాంకు సర్దుబాటు చేయటం జరుగదు.
- పై నిబంధనలను, షరతులను లబ్దిదారుడు తు.చ. తప్పక పాటిస్తేనే మూడు సంవత్సరాల తదుపరి బ్యాంకు సిఫారసుతో బాటు లబ్దిదారుడి నుంచి లిఖితపూర్వకమైన వినతి వచ్చినప్పుడు ప్రోత్సాహక రాయితీని ఋణ ఖాతాకు (లేదా ఋణ ఖాతా ముగించి వుంటే లబ్దిదారుడి పొదుపు ఖాతాకు) సర్దుబాటు చేయడానికి కార్పొరేషను బ్యాంకుకు అనుమతి నిస్తుంది.
- అర్హతలో / ఎంపిక విధానంలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది.

**ఎంపిక విధానం (దరఖాస్తుదారుని వద్ద బ్యాంకు వారి సమ్మతి లేఖ లేని పక్షంలో)**

- జిల్లా వారీ లక్ష్యాలను, పథకం మార్గదర్శకాలను ABC లిమిటెడ్ నిర్దేశించి SLBC (State Level Bankers' Committee) కి, జిల్లా కలెక్టర్లకు కమ్యూనికేట్ చేస్తుంది.
- దరఖాస్తులను, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను కార్పొరేషన్ పరిశీలించి సంబంధిత జిల్లా కలెక్టర్లకు పంపిస్తుంది.
- జిల్లా కలెక్టర్లు ఆ దరఖాస్తులను తన పరిధిలోని ఒక బ్యాంకర్ కు కేటాయిస్తూ దాని ప్రతులను దరఖాస్తుదారుడికి, ABC లిమిటెడ్ కు పంపిస్తారు.
- సంబంధిత బ్యాంకు వారు మదింపు చేసి అభ్యర్థులకు ఋణాన్ని (అందులోనే ప్రోత్సాహక రాయితీ కూడా కలిసి వుంటుంది) మంజూరు చేస్తారు.
- ఆ బ్యాంకు వారు మంజూరు ఉత్తర్వులోని నిబంధనలు, షరతుల ప్రకారం లబ్దిదారుడికి ఋణం మొదటి వాయిదాను కూడా విడుదల చేస్తారు.
- బ్యాంకు వారు ఋణ ఖాతా నెంబరు, నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతా నెంబరు, బ్యాంకు IFSC కోడ్ వివరాలతో బాటు ఋణ మంజూరు వివరాలను, మొదటి వాయిదా విడుదల తేదీని కార్పొరేషన్ కు తెలియజేస్తారు.
- ABC లిమిటెడ్ కు చెందిన అధికారులు యూనిట్ ను తనిఖీ చేసి, ఋణ మంజూరు లేఖ, ప్రాసెస్ నోట్ ఇత్యాది అవసరమైన అన్ని డాక్యుమెంట్ల ప్రతులను బ్యాంకు నుంచి తీసుకుని రాయితీ విడుదల కోసం కార్పొరేషన్ కు తమ నివేదికను సమర్పిస్తారు.
- సంబంధిత బ్యాంకు కు, లబ్దిదారుడికి ABC లిమిటెడ్ పరిపాలనా పరమైన మంజూరును, ఉత్తర్వులను జారీచేసి, ప్రోత్సాహక రాయితీని లబ్దిదారుడి నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాకు క్రెడిట్ చేస్తుంది.

- మొదట విడుదల చేసిన తేదీ లగాయతు  సంవత్సరాల పాటు ప్రోత్సాహక రాయితీకి స్తంభన కాల వ్యవధి (lock-in-period) వుంటుంది.
- లబ్దిదారుడు బ్యాంకుకు క్రమబద్ధంగా చెల్లింపులు చేస్తూ వుండి, బ్యాంకుకు ఎగవేతదారుడు కాకుండా వుంటేనే ప్రోత్సాహక రాయితీ సర్దుబాటుకు అర్హుడవుతాడు.
- ABC లిమిటెడ్ సమ్మతి లేనిదే ప్రోత్రాహక ప్రోత్సాహక రాయితీని బ్యాంకు సర్దుబాటు చేయటం జరుగదు.
- పై నిబంధనలను, షరతులను లబ్దిదారుడు తు.చ. తప్పక పాటిస్తేనే మూడు సంవత్సరాల తదుపరి బ్యాంకు సిఫారసుతో బాటు లబ్దిదారుడి నుంచి లిఖితపూర్వకమైన వినతి వచ్చినప్పుడు ప్రోత్సాహక రాయితీని ఋణ ఖాతాకు (లేదా ఋణ ఖాతా ముగించి వుంటే లబ్దిదారుడి పొదుపు ఖాతాకు) సర్దుబాటు చేయడానికి కార్పొరేషను బ్యాంకుకు అనుమతి నిస్తుంది.
- అర్హతలో / ఎంపిక విధానంలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది.